

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

11 జనవరి 2026 పేజీలు : 08 ఆదివారం




## అంబరాన్నంటేలా.. సంక్రాంతి
# సంబరాలు

- మహిళల్లో జోష్ నింపిన మంత్రి సతీమణి రమాదేవి
- నారాయణ మెడికల్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఉట్టిపడిన పల్లె శోభ భోగి మంటలు, సంక్రాంతి ముగ్గులు,
- పిండి వంటల ఘుమ ఘుమలు



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**

సంక్రాంతి రాకతో ముందస్తు సంబరాలు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రాంతాల్లో జరుగుతున్నాయి. కానీ నెల్లూరు సిటీలో మాత్రం ఈ వినోదం రెట్టింపు ఆనందాన్నిచ్చింది. పట్టణానికి పల్లె వాతావరణాన్ని తీసుకొచ్చింది. నోరూరించేలా పిండివంటల రుచులను ఆహుతులంతా ఆస్వాదించారు. మంత్రి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని నారాయణ మెడికల్ కాలేజీ గ్రౌండ్స్‌లో శనివారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటేలా సాగాయి. వెయ్యి మందికి పైగా మహిళలు ఈ సంబరాల్లో పాల్గొని ఆట పాటలతో అలరించారు. ముగ్గుల పోటీలు, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సంక్రాంతికి బోలెడంత వినోదపు విందు వడ్డించారు. ఈ సంక్రాంతి సంబరాల్లో ముందుగా భోగిపండగ కార్యక్రమ విశిష్టత తెలుపుతూ భోగిమంటలు వేశారు. చిన్నారులపై నారాయణ సతీమణి రమాదేవి భోగిపండ్లు పోసి ఆశీర్వదించారు. సంక్రాంతి విశిష్టతను చాటేలా రంగవల్లులు అలంకరించారు. రమాదేవి స్వయంగా కట్టెల పొయ్యి పై పొంగలి వండారు. అనంతరం ఆటపాటలతో సాగిన వినోదాల హరివిల్లు అందర్నీ ఆకట్టుకుంది. అదేవిధంగా పండగ సంస్కృతి సంబరాలను తెలిపేలా క్రీడా మైదానాన్ని సిద్ధం చేశారు. డూడూ బసవన్నలు, హరిదాసులు, పల్లె పడుచుల్లా సిద్ధమైన మహిళామణులు, పల్లెటూరి సంప్రదాయ దుస్తుల్లో వచ్చిన పిల్లలు, పెద్దలు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణ. కూటమి పార్టీల నేతలు, నెల్లూరు సిటీకి చెందిన మహిళలు ఈ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో హాజరయ్యారు. దాదాపు వెయ్యిమందికి పైగా ఈ సంక్రాంతి సంబరాల్లో పాల్గొనడం విశేషం. అందరికీ ఇక్కడే భోజనం ఏర్పాట్లు చేశారు. మహిళలకు ముగ్గుల పోటీలు, టగ్ ఆఫ్ వార్,

-మిగతా 2లో

## సంక్రాంతి ఏటి పండుగను తెలుగు సంస్కృతి ప్రతిబింబించేలా
# నిర్వహించాలి

- 17న ఏటి పండుగ తిక్కన పార్కు సమీపంలోని పరివాహక ప్రాంతం పరిశీలించిన జిల్లా కలెక్టర్
- అన్ని జిల్లాల కళారూపాలు, సంప్రదాయాలతో ప్రత్యేక ఏటి పండుగ నిర్వహణ
- దేవాలయ నమూనాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా నిర్వహణ
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



వివరాలు 2లో

## ఇఫ్కో కిసాన్ సెజ్‌లో..
# పరిశ్రమల వెల్లువ

- బుచ్చిరెడ్డిపాళెం మండలం నాగాయగుంట పంచాయతీలో 70 లక్షలతో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు
- ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి హామీ నెరవేరుస్తున్నాం
- ప్రజా అవసరాలు తీర్చే మంచి ప్రభుత్వం మాది
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారు
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**బుచ్చిరెడ్డిపాళెం, మేజర్‌న్యూస్ :**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్‌ల కృషి ఫలితంగానే ఇఫ్కో కిసాన్ సెజ్ టాటా గ్రూప్ రూ.6,675 కోట్లతో పవర్ ప్లాంట్ పెట్టేందుకు ముందుకు వచ్చిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాలెం మండలం నాగాయగుంట పంచాయతీలో దాదాపు 70 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనందుకు విచ్చేసిన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లో నాగాయగుంటలో గ్రామంలో రూ.30.50 లక్షల వ్యయంతో తాగు నీటి వసతి కల్పించే పైప్ లైన్, మరో 15 లక్షల ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్లతోపాటు జల్ జీవన్ మిషన్ ద్వారా మరో 9 లక్షలు, జడ్పీ నుంచి రూ.5 లక్షలు గ్రామాభివృద్ధికి వెచ్చించామన్నారు. అలాగే

-మిగతా 2లో

## సోమశిల ప్రాజెక్ట్ సందర్శనకు వెళ్లే
# వైసీపీ నేతలు హౌస్ అరెస్ట్



- రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబు తన రాజకీయ స్వలాభం కోసం వాడుకోవడం సిగ్గుచేటు
- కూటమి ప్రభుత్వ విధానాలతో.. సంక్షోభంలో ఏపీ రైతాంగం
- కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉంది
- వైసీపీ నేతల హౌస్ అరెస్ట్‌లను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి

6లో..

## సంక్రాంతి ఏటి పండుగను తెలుగు సంస్కృతి

# ప్రతిబింబించేలా నిర్వహించాలి

- 17న ఏటి పండుగ
- తిక్కన పార్కు సమీపంలోని పరివాహక ప్రాంతం పరిశీలించిన జిల్లా కలెక్టర్
- అన్ని జిల్లాల కళారూపాలు, సంప్రదాయాలతో ప్రత్యేక ఏటి పండుగ నిర్వహణ
- దేవాలయ నమూనాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా నిర్వహణ
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ప్రతి ఏటా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే ఏటి పండుగను ఈ సంవత్సరం ప్రత్యేకంగా అన్ని తెలుగు జిల్లాలోని సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆదేశాల మేరకు ఈనెల 17న నిర్వహించనున్న ఏటి పండుగకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లపై శనివారం పెన్నానది సమీపంలోని తిక్కన పార్కు సమీపంలో గల పరివాహక ప్రాంతాన్ని ఆర్డీవో అనూష, మున్సిపల్ కమిషనర్ నందన్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం నిర్వహించే ఏటి పండుగను ఈసారి మరింత ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కనిపించే ప్రత్యేకమైన తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, వివి ధ కళారూపాలు, ఆటలు, పాటలు తదితర కార్యక్రమాలు ప్రజలకు ఆకట్టుకునేలా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు శాఖల మధ్య సమన్వయంతో చేపట్టాలని సంబంధిత అధికారు లకు ఆదేశాలు జారీ చేశారు. వివిధ ప్రాంతాల సంస్కృతులు ప్రతిబింబించేలా వేదికలు ఏర్పాటు చేయాలని జిల్లా టూరిజం అధికారి, ఉషశ్రీ, దేవాలయాల నమూనాలు ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ జనార్దన్ రెడ్డి, మహిళా సంఘాల ద్వారా రంగవల్లులు, హస్తకళల స్టాల్స్ ఏర్పాటు చేయాలని మెప్మా పీడి లీలారాణి, ఫన్ అండ్ గేమింగ్ జోన్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కల్పించాలని మున్సిపల్ కమిషనర్‌కు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతను సింహపురి మూవీ ఆర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నారాయణ రెడ్డిలను కలెక్టర్ ఆదేశించారు.

ఏటి పండుగను ప్రజలందరికీ ఆహ్లాదకరంగా, సంప్రదాయ విలువలు ప్రతిబింబించేలా విజయ వంతంగా నిర్వహించేందుకు అధికారులు సమ న్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ షఫీ మాలిక్, తదితరులు పాల్గొన్నారు.

# ఛాంపియన్ ఫార్మర్స్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఛాంపియన్ ఫార్మర్స్‌ను ఆదర్శంగా తీసుకొని వ్యవసాయ రంగంలో శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకొని రైతులు మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల రైతులకు సూచించారు. శనివారం కోవూరులో ఛాంపియన్ ఫార్మర్ పునూరు శ్రీనివాసులు సాగు చేస్తున్న వరి పొలాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతు తన పొలంలో వినియోగిస్తున్న సోలార్ లైట్ ట్రాప్స్, ఫెరోమోన్ ట్రాపుల ఉపయోగాల గురించి కలెక్టర్‌కు వివరించారు. ట్రాప్స్ ద్వారా పొలంలో ఏ రకమైన పురుగులు పంటను ఆశిస్తున్నాయో ముందుగానే గుర్తించవచ్చని, రెక్కల పురుగులు తక్కువగా పడితే పురుగుమందుల పిచికారీని వాయిదా వేసుకోవచ్చని తెలిపారు. ఒకవేళ ఎక్కువ సంఖ్యలో పురుగులు పడినప్పుడు వాటి గుడ్లను నాశనం చేసే ట్రైకోగ్రామా కార్డులను పొలంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసి నియంత్రించవచ్చని వివరించారు. ఈ ట్రాప్స్‌ను 'ఆత్మ' పథకం ద్వారా వ్యవసాయ శాఖ అధికారులు మండలంలో గుర్తించిన 10 మంది ఛాంపియన్ ఫార్మర్స్‌కు అందజేశారని తెలిపారు. ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామంలోని ప్రతి రైతుకు చేరువ చేసేలా వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి పి.సత్యవాణి మాట్లాడుతూ.. తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందే ఇన్పుట్స్‌ను వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందిస్తున్నామని తెలిపారు. సాగు ఖర్చు తగ్గించేందుకు అన్ని గ్రామాల్లో ఛాంపియన్ ఫార్మర్స్‌ను ఎంపిక చేస్తున్నామని, రైతులకు యూరియా కొరత లేకుండా సరఫరా చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఛాంపియన్ ఫార్మర్స్ తమ గ్రామాల్లోని ఇతర రైతులకు మార్గదర్శకులుగా నిలిచి నూతన వ్యవసాయ పద్ధతులను వేగంగా విస్తరించేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కోవూరు గ్రామ రైతులు మార్చి మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరగా, తప్పనిసరిగా కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కోవూరు వ్యవసాయ శాఖ సహాయ వ్యవసాయ సంచాలకులు జి.అనిత, వీఏఏలు రామలక్ష్మి, మెహరున్నిసా, కీర్తన, గ్రామ రైతులు మల్లారెడ్డి ప్రభాకర్ రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నెల్లూరును అభివృద్ధి చేసి ముందంజలో ఉంచుతాం : మంత్రి నారాయణ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ముందంజలో ఉంచేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నట్లుగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శనివారం నగరంలోని కోటమిట్టలో 15 లక్షలతో ఆధునీకరించిన అమీన్ నగర్ పార్క్‌ను మంత్రి నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రికి స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. నిరంతరం బిజీబిజీగా గడిపే మంత్రి నారాయణ పార్క్ కు వచ్చిన చిన్నారులతో కలసి ఆహ్లాదంగా గడిపారు. అనంతరం పార్కులోని పీరు వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ నియోజకవర్గం లోని 47 పార్కుల్లో 40 పార్కులను ఆధునికరించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. త్వరలోనే మిగిలిన ఏడు పార్కుకులను కూడా అభివృద్ధి చేసి ప్రారంభిస్తామన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ అనురాధ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమల వెల్లువ



(మొదటి పేజీ తరువాయి)

15 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు (ఉపాధి హామీ పథకం) సిమెంట్ రోడ్లకు కేటాయించామన్నారు. కొత్త కొండూరు పాలెంలో 15 లక్షలు సాగునీటి కొరకు బావి మంజూరు చేయించి రైతులకు సాగునీటి అవసరాలు తీర్చమన్నారు. నాగయ్యగుంట పంచాయతీ పరిధిలో సీఎంఆర్‌ఎఫ్ కింద 5 లక్షలు మంజూరు చేయించి అనారోగ్య బాధితులను ఆదుకున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో తట్టెడు మట్టికి నోచుకుని నాగాయగుంట పంచాయతీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు దాదాపు 70 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామంటే అది కూటమి ప్రభుత్వ నిబద్ధతగా అభివర్ణించారు. పంచాయతీ భవన నిర్మాణానికి 32 లక్షల రూపాయల ప్రతిపాదనలతో మంజూరు కొరకు జిల్లా కలెక్టర్‌కి పంపించడం జరిగిందని, నిధులు మంజూరయ్యాక పంచాయతీ భవన నిర్మాణానికి ప్రారంభోత్సవం చేస్తామన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో 8 కోట్లతో బుచ్చిరెడ్డిపాలెం రహదారి విస్తరణ చేపట్టనున్న విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రస్తావించారు. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో ఇటీవలే రూ.6,675 కోట్లతో టాటా పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతులుచ్చిందని, 200 ఎకరాలు కూడా కేటాయించిందన్నారు. టాటా పవర్ ప్లాంట్ ఏర్పాటుతో ప్రత్యక్షంగా వెయ్యి మందికి ఉద్యోగాలు దక్కనున్నాయన్నారు. అనంతరం 20 నెలల కూటమి పాలనలో అమలు చేసిన దీపం-2, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, మత్స్యకార సేవలో సంక్షేమ పథకాలు తదితర సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బుచ్చి అగ్రికల్చర్ బ్యాంక్ చైర్మన్ ఏటూరి శివరామకృష్ణారెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు బత్తల హరికృష్ణ, చేనేత సంఘ నాయకులు కెవి శేషయ్య, స్థానిక టిడిపి నాయకుడు చెంచయ్య, చందు, నారాయణ, హజరతయ్య, జనసేన, బీజేపీ నాయకులు చప్పిడి శ్రీనివాసులు, చిలక మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటేలా సంక్రాంతి సంబరాలు



(మొదటి పేజీ తరువాయి)

రన్నింగ్ రేస్, షాట్ పుట్, త్రోబాల్, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. బెలూన్ బ్లాస్టింగ్ ఆద్యంతం అందర్నీ ఆకట్టుకుంది. సంప్రదాయ నృత్యరీతులు అందర్నీ అలరించాయి. సెల్ఫీ పాయింట్ వద్ద ఫొటోలు దిగేందుకు మహిళలు పోటీ పడ్డారు. సిటీలో ఏ పండగ అయినా నియోజకవర్గం అంతా పండగ వాతావరణం కనపడుతుంది. ముఖ్యంగా సిటీ ఎమ్మెల్యే, మంత్రి నారాయణ ఆధ్వర్యంలో పండగ కార్యక్రమాలు ప్రజలందరిలో జోష్ నింపుతాయి. రంజాన్ పండగ సందర్భంగా ముస్లింలకు రంజాన్ తోఫా అందిస్తుంది నారాయణ కుటుంబం. ఇటీవల క్రిస్మస్ వేడుకలను గోమతీనగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ కానుకలు అందించారు. తాజాగా సంక్రాంతి పండగ సందర్భంగా నారాయణ మెడికల్ కాలేజీ గ్రౌండ్ ఒక చిన్న గ్రామాన్నే తలపించింది. తెలుగు సంస్కృతులను ప్రజలందరికీ గుర్తు చేస్తూ ప్రజలతో పండగలు జరుపుకోవడం తమకెంతో ఆనందంగా ఉందని రమాదేవి తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, నెల్లూరు సిటీ టీడీపీ మహిళా నేతలు, కార్యకర్తలు, నారాయణ విద్యాసంస్థల సిబ్బంది, పొంగూరు అభిమానులు పాల్గొన్నారు.

# ఆటలు, క్రీడలు బహుళప్రయోజనకరం

- పండుగరోజుల్లో ఆవశ్యకం
- నిత్యాన్నదాత కంచి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** యువతకు ఆటలు, క్రీడలు బహుళప్రయోజనకరమని, పండుగ రోజుల్లో ఏర్పాటు చేయడం ఆవశ్యకమని ఆత్మకూరు నిత్యాన్నదాత, శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరులో ఆత్మకూరు ప్రీమియర్‌లీగ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ఏర్పాటుచేయగా శనివారం పరమేశ్వరరెడ్డి ప్రారంభించారు. ఆయన ప్రారంభసమావేశంలో ప్రసంగిస్తూ సంక్రాంతి పండుగరోజుల్లో యువత చెడువ్యసనాలవైపు దృష్టి సారించకుండేలా, పేకాట, కోడిపందాలు తదితర జూదం వైపు వెళ్ళకుండా ఇలాంటి క్రీడా పోటీలను ఏర్పాటు చేయడం అభిందనీయమని నిర్వాహకులను కొనియాడారు. క్రీడాకారులను ప్రోత్సహించాలన్న లక్ష్యంగా తనవంతుగా ఈ పోటీల్లో ప్రథమవిజేతగా నిలిచిన జట్టుకు 25వేల రూపాయల బహుమతిని అందజేస్తున్నానని కంచి పేర్కొన్నారు. ఆటలు, క్రీడలు యువతలో దేహదారుఢ్యాన్ని, ఆరోగ్యాన్ని, క్రమశిక్షణను, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. క్రమశిక్షణతోపాటు స్నేహబంధాన్ని ఇనుమడింపజేస్తాయన్నారు. అత్యధికంగా క్రీడాకారులు పాల్గొనగా వారందరినీ పరమేశ్వరరెడ్డి పరిచయం చేసుకొని ఆయన స్వయంగా బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. అందరూ ఆనందోత్సాహాలతో పోటీల్లో ఆడాలని, విజేతలుగా నిలవాలని, మిగతా వారు అసంతృప్తికిలోను కాకుండా స్ఫూర్తితో మరింతరెట్టింపు ఉత్సాహంగా తర్ఫీదు పొంది రానున్న రోజుల్లో రాణించాలని, విజేతలుగా నిలవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కంచి పరమేశ్వరరెడ్డికి ఒక పూలమొక్కను బహూకరించి శాలువా, పుష్పగుచ్ఛంలతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు నున్నాసంతోష్‌కుమార్, పులిమి జగన్మోహన్‌రెడ్డి, క్రీడానిర్వాహకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కొలొరెక్టల్ క్యాన్సర్ పెరుగుదలపై ఆందోళన వ్యక్తం చేస్తున్న వైద్యులు



**నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ముద్దం రమేష్ బాబు**

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** భారతదేశంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, కూర్చునే జీవన శైలి, వ్యాయామం లోపం కారణంగా కొలొరెక్టల్ క్యాన్సర్ (పెద్దప్రేగు క్యాన్సర్) కేసులు ఆందోళనకరంగా పెరుగుతున్నాయని నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్ ప్రముఖ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రమేష్ బాబు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ మరణాలకు రెండో ప్రధాన కారణంగా ఉన్న ఈ వ్యాధి, ప్రస్తుతం భారత్‌లో ఏడవ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా మారిందని ఆయన పేర్కొన్నారు. గతంలో 50 ఏళ్లు దాటిన వారిలో మాత్రమే ఎక్కువగా కనిపించిన ఈ క్యాన్సర్, ఇప్పుడు 30 నుంచి 45 ఏళ్ల మధ్య వయసున్న యువతలో కూడా 15-20 శాతం వరకు గుర్తించబడటం ఆందోళన కలిగించే అంశమని తెలిపారు. మలవిసర్జన అలవాట్లలో మార్పులు, మలంలో రక్తం కనిపించడం, తరచూ మలబద్ధకం లేదా విరేచనాలు, అకస్మాత్తుగా బరువు తగ్గడం, అలసట వంటి లక్షణాలను సాధారణ పైల్స్ లేదా గ్యాస్ సమస్యలుగా భావించి నిర్లక్ష్యం చేయరాదని ఆయన హెచ్చరించారు. పీచు పదార్థాలు తక్కువగా ఉన్న ఆహారం, రెడ్ మీట్ అధికంగా తీసుకోవడం, ధూమపానం, మద్యపానం శారీరక వ్యాయామం లేకపోవడం ఈ వ్యాధికి ప్రధాన కారణాలుగా ఉన్నాయని వివరించారు. మెడికవర్ హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉన్న కొలొనోస్కోపీ వంటి ఆధునిక స్క్రీనింగ్ పరీక్షల ద్వారా క్యాన్సర్‌ను తొలి దశలో గుర్తిస్తే, లాపరోస్కోపిక్ సర్జరీల సహాయంతో పూర్తిగా నయం చేసే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. సరైన సమయంలో స్క్రీనింగ్ చేయించుకోవడం ద్వారా కొలొరెక్టల్ క్యాన్సర్ మరణాలను 70 శాతం వరకు తగ్గించవచ్చని, ప్రజలు అప్రమత్తంగా ఉండి ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ రమేష్ బాబు పిలుపునిచ్చారు.

# బలిజ సంఘ నాయకులకు సన్మానాలు








**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో శుక్రవారం శ్రీధర్‌గార్డెన్స్ కళ్యాణమండపంలో నిర్వహించిన బలిజ సంఘీయుల ఆత్మీయ సమావేశంలో పలువురిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత సమర్ధవంతంగా పెద్దఎత్తున నిర్వహించిన జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్‌ను, జనసేన నాయకుడు, కార్యక్రమంలో అనర్గళంగా మాట్లాడి అందరినీ స్వాగతించిన అనిల్‌రాయల్‌ను, ఆత్మకూరు మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్‌గా వ్యవహరించిన నలిశెట్టి తిరుపాలయ్యలను బలిజసంఘ నాయకులు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బలిజసంఘ రాష్ట్ర, నియోజకవర్గ, జిల్లా నాయకులు మంచాల సాయిసుధాకర్‌నాయుడు, తేలపల్లి రాఘవయ్య, రాష్ట్ర తెలుగుదేశం లీగల్‌సెల్ నాయకులు ఎల్.వి.రమణయ్య, నెల్లూరు జిల్లా సీనియర్ బిజెపి నాయకుడు, మాజీ కార్పోరేటర్ కరణం భాస్కర్, వెంకటగిరి జనసేన నాయకుడు తోట కృష్ణయ్య, కావలి జనసేన కన్వీనర్ అళహరి సుధాకర్, సర్వేపల్లి జనసేన నాయకుడు బొబ్బేపల్లి సురేష్‌నాయుడు, ఏబివిపి నాయకుడు, హైకోర్టు న్యాయవాది నలిశెట్టి రాజేష్ రాజరాజేశ్వరి ఆలయ చైర్మెన్ గూడంశెట్టి దొరబాబు, నెల్లూరు నగర జనసేన నాయకుడు నారదాసు రవి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కొత్తపల్లి రమేష్, తెలుగుదేశం నాయకులు తోట సుబ్బారావు, ఇంటూరు నారాయణ, చాకలికొండ మాజీ ఎంపిటిసి మెంబర్ దిండు సురేష్, సర్వేపల్లి ఏఎంసి డైరెక్టర్ వాణీభవానీనాయుడు. తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన చిన్ని కృష్ణయ్యకు పరామర్శ



**వింజమూరు, మేజర్ న్యూస్ :** వింజమూరు, శ్రీ వివేకానంద హై స్కూల్ నందు ఫిజిక్స్ లెక్చరర్ గాపని చేస్తున్నటువంటి చిన్ని కృష్ణయ్యకి కొద్దిరోజుల క్రితం జిబికేఆర్ ఎస్టి కాలనీ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. అతను నెల్లూరు జీవీపీ హాస్పిటల్ నందు చికిత్సపొందుతున్నారు. శ్రీ వివేకానంద సంస్థల యాజమాన్యం కరస్పాండెంట్ మద్దూరు గోపాల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ రామబత్తిన సుబ్రమణ్యం, స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.కొండయ్యగౌడ్ వారిని హాస్పిటల్ నందు పరామర్శించి ఆరోగ్యం పరిస్థితిని తెలుసుకోవడం జరిగింది. హాస్పిటల్ ఖర్చు నిమిత్తం లక్ష రూపాయల డబ్బును, గత నెల జీతమును వారికి అందించడం జరిగింది. వీరి వెంట కళాశాల ఇన్‌చార్జ్ గంగపట్ల వెంగయ్య, స్కూల్ సోషల్ టిచర్ రాములు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు చిన్ని కృష్ణయ్యత్వరగా కోరుకోవాలని ధైర్యం చెప్పారు.

**పరిశ్రమల స్థాపనలో..**

## కృష్ణపట్నం రైతాంగం కీలకం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పరిశ్రమల స్థాపనలో కృష్ణపట్నం రైతాంగం కీలకమని మండల తెలుగు యువత కమిటీ అధ్యక్షుడు రాగాల శివకృష్ణ అన్నారు. శనివారం కృష్ణపట్నం గ్రామంలో కృష్ణపట్నం ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో జరిగిన పశువుల ఆరోగ్య శిబిరం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు కారంచేటి శివరామ ప్రసాద్ శర్మ, సొసైటీ డైరెక్టర్ మధుసూదన్ రావు, గ్రామస్తులు హాజరయ్యారు. పశు వైద్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.నిర్మల నేతత్వంలో ఆ శాఖ వైద్యులు డాక్టర్ వాణి శంకర్, డాక్టర్ గోవర్ధన్, డాక్టర్ సరిత, లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఎస్కే నూర్ అహ్మద్, ఏహెచ్‌ఏలు మోహన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, గోపాలమిత్ర టి.మురళీ సంయుక్తంగా పశువులకు వైద్య సేవలుచేశారు. 74 పశువులకు వైద్య ఆరోగ్య పరిక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. పశువుల పెంపకం యజమానులకు పశు వైద్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పశువుల ఆరోగ్యం పైన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెఎఫ్‌పిసిఎల్ సీఈఓ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎంఎఫ్‌పిసిఎల్ సిఈఓ సునీల్, అదానీ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ సెల్వరాజన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ఎన్‌ఎంసీ క్రికెట్‌పోటీలు ప్రారంభం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** డాక్టర్ ఎస్‌ఆర్‌జె డిగ్రీకాలేజి ఆవరణలో శనివారం ఎన్‌ఎంసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఈపోటీలను ఏర్పాటు చేశారు. గత 12సంవత్సరాలుగా ఎన్‌ఎంసి వారు సంక్రాంతి సందర్భంగా క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈపోటీలను నిత్యాన్నదాత, శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి ప్రారంభించారు. తొలిజట్టుగా పలుకులెవల్స్-గల్లీబాయ్స్ జట్లు తలపడగా పులిమి జగన్మోహన్‌రెడ్డి టాస్‌వేసి ప్రారంభించారు. గల్లీబాయ్స్ జట్టు విజయం సాధించింది. రెండవమ్యాచ్‌గా ఎల్‌ఆర్ పల్లిజట్టు -కిసాన్‌లెవల్స్ పోటీపడగా ఎల్‌ఆర్‌పల్లి జట్టు గెలుపొందింది. మూడవమ్యాచ్‌గా మడపల్లి జట్టు -కంటేలెవన్స్ జట్టు తలపడగా మడపల్లి జట్టు విజయం సాధించింది. ఈకార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్, పట్టణ బిజెపి అధ్యక్షుడు నున్నా సంతోష్ కుమార్, నిర్వాహకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# కమ్యూనికేషన్ స్కిల్స్ విద్యార్థుల విజయానికి కీలకం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్ (భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు) అత్యంత అవసరమని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత అన్నారు. విశ్వవిద్యాలయ ఇంగ్లీష్ విభాగం ఆధ్వర్యంలో పీఎంఉషా పథకం సహకారంతో నిర్వహించిన ఆరు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ శనివారం ఘనంగా ముగిసింది. టీచింగ్ కమ్యూనికేషన్ స్కిల్స్ త్రూ ప్రిస్క్రైబ్డ్ డిగ్రీ టెక్స్ట్‌బుక్ అండ్ లిటరరీ ఫార్మ్స్ అనే అంశంపై ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముగింపు సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ సునీత మాట్లాడుతూ.. డిగ్రీ స్థాయి విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలు, విశ్లేషణాత్మక ఆలోచన, సృజనాత్మకతను పెంపొందించడంలో ఇంగ్లీష్ అధ్యాపకుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, వివిధ సాహిత్య రూపాలను బోధనలో భాగం చేయడం ద్వారా విద్యార్థులు భాషను ఒక సబ్జెక్టుగా కాకుండా జీవన నైపుణ్యంగా అభివృద్ధి చేసుకోగలరని తెలిపారు. ఈ విధానంతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం మెరుగవుతుందని వివరించారు. పీఎంఉషా వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలు విశ్వ విద్యాలయాల్లో అధ్యాపకుల వృత్తి నైపుణ్యాల అభివృద్ధికి విస్తృత అవకాశాలు కల్పిస్తున్నాయని డాక్టర్ సునీత అన్నారు. ఈ తరహా శిక్షణా కార్యక్రమాలు బోధనా ప్రమాణాలను పెంపొం దించడంతో పాటు విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయడం లో సహాయపడతాయని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అకాడమిక్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్ విజయ, పీఎంఉషా యాక్టివిటీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్యామ్ సుందర్ భగవాన్ బోడవుల, డాక్టర్ ఆర్.ప్రభాకర్, డాక్టర్ బి.స్యామ్యూల్ మార్క్, వి.భాగ్య జ్యోత్స్న, టి.పాల్ ఆర్మ్‌స్ట్రాంగ్‌తోపాటు పలువురు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపుతున్న ఛారిటబుల్ ట్రస్ట్





**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని కదిరినాయుడుపల్లి ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను శనివారం విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలకు అనుబంధంగా ట్రస్ట్ ఉండడం ఈ పాఠశాల అదృష్టమని, రామిరెడ్డి గంగిరెడ్డి కుమారులు విద్య ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించి అమెరికాలో ప్రముఖ వైద్యులుగా, ఇతర వృత్తులలో సేవలందిస్తూ, తమ ప్రాంతంలోని అన్ని కుటుంబాలు అభివృద్ధి చెందాలనే తలంపుతో విద్య, వైద్యం రెండు కళ్ళుగా భావించి చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి, వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఈ ట్రస్ట్ ద్వారా పడమటి నాయుడుపల్లి, చుంచులూరు పంచాయతీలలోని వందల మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగును నింపారని అన్నారు. ప్రవాస భారతీయులు రామిరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.. జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేది చదువు మాత్రమేనని, విద్యార్థులందరూ సంస్కారంతో కూడిన చదువు నేర్చుకుని ఉన్నత స్థాయికి చేరాలని అన్నారు. అనంతరం నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర, ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గంగాధరరావు, మర్రిపాడు సబ్ ఇన్‌స్పెక్టర్ కాసుల శ్రీనివాసులు, నిష్ బిట్ సాఫ్ట్ వేర్ కంపెనీ అధినేత, సాహెూ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పడచల నాగేశ్వరరావు, దుత్తలూరు మాజీ మండలాధ్యక్షురాలు అనసూయమ్మ, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, గంగిరామ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బంక శ్రీధర్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు లక్ష్మ దేవమ్మ, కోట వెంకటేశ్వర్లు, కదిరినాయుడుపల్లి క్లస్టర్ అసిస్టెంట్ సెక్రటరీ విజయభాస్కర్‌రెడ్డి, మండల రిసోర్స్ పర్సన్ కలిశెట్టి రాజేంద్రకుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కాలనీలో కార్డెన్ సెర్చ్



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణం నెల్లూరు మార్గంలో గల బీసీ కాలనీలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం సీఐ ఎన్.వెంకటరావు కలిగిరి, ఉదయగిరి సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, ఏఎస్ఐలు, పోలీసు సిబ్బంది 50 మందితో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో గల 270 నివాసాల్లో తనిఖీలు నిర్వహించారు. ఏలాంటి ధ్రువపత్రాలు లేని 26 మోటార్ బైక్‌లు, 3 ఆటోలను సీజ్ చేసి పోలీస్టేషన్కు తరలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరాల పట్ల అప్రవ త్తంగా ఉండాలన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరండా ఉండాలని సూచించారు. ప్రతిఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలన్నారు. కాలనీలో అపరిచిత వ్యక్తుల సంచారంపై నిఘా ఉంచాలన్నారు. కొత్త వ్యక్తులకు నివాసాలు అద్దెకు ఇవ్వరాదన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు కర్నాటి ఇంద్రసేనారెడ్డి, ఆల శ్రీను, వం శ్రీకృష్ణారెడ్డి, ఆదిలక్ష్మ, రఘునాథ్, వీరప్రతాప్, ఉమాశంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ బుక్కాపురం కార్యక్రమం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం బుక్కాపురం గ్రామంలో స్వచ్ఛ సంక్రాంతి బుక్కాపురం కార్యక్రమాన్ని నిర్వహించారు బుక్కాపురం ఉప సర్పంచ్ కాటన్ రమణారెడ్డిల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని జరిపారు. ఈ సందర్భంగా బుక్కాపురం గ్రామానికి వెళ్లే రహదారి ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో నుండి ప్రధాన రహదారికి ఇక్కడ నుండి గ్రామానికి వెళ్లే వాహనదారులు గాని పాదచారులకు గానీ ఇబ్బంది లేకుండా ఉంటుందని ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామానికి అవసరమైన పారిశుద్ధ్యం చేపట్టి స్వచ్ఛ ఆరోగ్యాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు వాళ్ళు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులున్నారు.

**మెట్ట ప్రాంత రైతుల ఆశాజ్యోతి**

## పువ్వాడి రాధాక్రిష్ణ కోల్డ్ స్టోరేజ్



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గంలో వరికుంట పాడు మండలం కనియంపాడు గ్రామం నేషనల్ హైవే 565కు దగ్గరలో పువ్వాడి రాధాక్రిష్ణ కోల్డ్ స్టోరేజ్ కలదు. కనిగిరి, ఉదయగిరి రెండు మెట్ట ప్రాంత నియోజకవర్గాల రైతులు ఈ ప్రాంతంలో కోల్డ్ స్టోరేజీని నిర్మించి మెట్ట ప్రాంత రైతుల వాణిజ్య పంటలకు గిట్టు బాటు రేటు వచ్చేదాకా నిలువ చేసుకునే వసతిని ఏర్పాటు చేశారు. ఈ కోల్డ్ స్టోరేజీ నందు కందు లు, శనగలు, మిరప, మినుము, పొగాకు, ఇతర వాణిజ్య పంటలును ఈ మెట్ట ప్రాంత రైతులు నిలువ చేస్తున్నారు. ఈ అవకాశాన్ని మెట్ట ప్రాంత రైతులందరూ వినియోగించుకోవాలని పువ్వాడి రాధాక్రిష్ణ కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం అయినటువంటి పువ్వాడి బ్రదర్స్ తెలిపారు.

## దేవస్థానంకు బల్లలు వితరణ



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు మండలంలోని అకిలవలస గ్రామ పంచాయతీ పరిధిలో వెలసియున్న శ్రీ శ్రీ బుగ్గేశ్వరస్వామి దేవస్థానంకు మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయిద్ రెండు బల్లలను విరాళంగా అందించారు. ఆయన వారి తండ్రి సయ్యద్ అమీర్జాన్ జ్ఞాపకార్థం దేవస్థానంకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం రెండు బల్లలను విరాళంగా అందించినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు సయ్యిద్ స్నేహితులు కెవి నాగభూషణం, షేక్ ఖాసిం, పఠాన్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెమింగో ఫెస్టివల్‌లో నారాయణ ప్రథమ చికిత్స శిబిరం ప్రారంభం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో డాక్టర్లు, నర్సులు, అంబులెన్స్ సౌకర్యంతో కూడిన ప్రథమ చికిత్స శిబిరంను ఫ్లెమింగో ఫెస్టివల్-2026 సందర్భంగా శనివారం సూళ్లూరుపేటలో ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎమ్మెల్యే పరసా రత్నం, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణ మాతృసేవ పథకం, నారాయణ శిశు సంరక్షణ పథకంతోపాటు వివిధ ప్రజాహిత వైద్య సేవల బ్రోచర్లను ప్రజలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ.. నెల్లూరు, పరిసర ప్రాంత ప్రజలకు నారాయణ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ అందిస్తున్న నాణ్యమైన వైద్య సేవలను ప్రశంసించారు. ఎన్‌టీఆర్ వైద్యసేవ పథకంలో నారాయణ ఆసుపత్రిలో క్యాన్సర్ చికిత్సలు అందుబాటులో ఉండడం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు చేస్తున్నదని పేర్కొన్నారు. అలాగే ఎపిలెప్సీ (మూర్ఛ) శస్త్రచికిత్సల కోసం రాష్ట్రంలోనే ప్రత్యేకమైన, విశ్వసనీయ కేంద్రంగా నారాయణ ఆసుపత్రి నిలిచిందని, ఈ రంగంలో నారాయణ ఆసుపత్రి సాధించిన ఫలితాలు ఆదర్శప్రాయమని తెలిపారు. నెల్లూరు జిల్లాలో ఆధునిక వైద్య సాంకేతికతతో కూడిన అత్యుత్తమ అడ్వాన్స్‌డ్ ట్రీట్మెంట్స్ అందిస్తున్న ప్రముఖ ఆసుపత్రిగా నారాయణ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ నిలుస్తోందని ఆమె స్పష్టం చేశారు. ఈ అన్ని సేవలకు మూలకారణమైన నారాయణ సంస్థల వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ మంత్రి డాక్టర్ పొంగురు నారాయణ దూరదృష్టి, సేవా భావన, ప్రజాహిత సంకల్పం వల్లే నారాయణ సంస్థలు ప్రజల నమ్మకాన్ని పొందాయని ఎమ్మెల్యే అభినందించారు.

# తీర్పుల అమలు ఉల్లంఘనపై చర్యలు తీసుకోండి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** న్యాయస్థానాల తీర్పుల అమలు చేయకుండా, ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, తీర ప్రాంత మత్స్యకారుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు వి.చిట్టిబాబు కోరారు. నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలువురు వైట్ కాలర్ నేరగాళ్ల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఆరోపించారు. తమ ప్రాంతంలో రౌడీ షీటర్ ఆగడాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. లోకాయుక్తల తీర్పును అమలు ఉల్లంఘించిన కారణంగా విడవలూరు మండలం, ఊటుకూరు గ్రామ పరిధిలో తీర ప్రాంత సహజ వనరులను రౌడీ షీటర్ ధ్వంసం చేశాడని ఆరోపించారు. చట్టాలను తమ చేతుల్లో తీసుకుని, ఆయా గ్రామాల్లోని నిషేధిత భూములను సహజ వనరులను దోచుకుంటున్నారని ఆరోపించారు. విడవలూరు మండలం, ఊటుకూరు రెవెన్యూ గ్రామ పరిధిలోని సిఆర్ జెడ్ భూములు, రిజర్వ్ ఫారెస్ట్, బంకింగ్ కెనాల్ భూములు, ఉప్పుటేరు వాగుల భూములు, పైడేరు పెన్నా ముఖద్వారం, తదితర సహజ వనరుల నిషేధిత భూములు, సుమారు వేల ఎకరాలను దోచుకుంటున్నారని ఆరోపించారు. పలువురు ఆక్రమణదారులు రొయ్యల సాగు చేస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి ఆక్రమణలకు తమ ప్రాంత రౌడీ షీటర్ పాల్పడుతున్నాడని, అతనిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు రోసిశెట్టి శివాజీ, సిహెచ్ ముత్యాలయ్య, వాయిల గోవిందయ్య, కాటం గారి కాలేబ్లు పాల్గొన్నారు.

# తీర ప్రాంత గ్రామాలైన వరిణి ఊటుకూరులలో మడ అడవుల ధ్వంసం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** అటవీ భూములు సిఆర్‌జ్ భూములు దురాక్రమణ చేసిన రౌడీ షీటర్ వంటేరు నాగేంద్రపై పీడీ యాక్ట్ పెట్టాలని తీర ప్రాంత సాంప్రదాయ మత్స్యకారుల పరిరక్షణ సమితి ఫౌండర్ ప్రెసిడెంట్ చిట్టిబాబు డిమాండ్ చేశారు. మడ అడవులు కాపాడాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కఠినంగా అధికారులకు చెబుతున్నారు. తీర ప్రాంతంలో పెద్ద ఎత్తున విధ్వంసం జరుగుతున్న మడ అడవులను రక్షించేందుకు నెల్లూరు జిల్లాలో అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. పైగా రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు లోకాయుక్త ఆదేశాలును దిక్కరించి వరిణి ఊటుకూరు రెవెన్యూలో ఫారెస్ట్ భూములను నిరాటంకంగా వైట్ కాలర్ నేరగాళ్లు కబ్జా చేస్తున్నారు. ఫారెస్ట్ అధికారులు గానీ జిల్లా కలెక్టర్ గానీ పోలీస్ యంత్రాంగం గాని ఎవ్వరు కూడా హైకోర్టు ఉత్తర్వులు ఖాతరు చేయడం లేదు. తీర ప్రాంతంలో సహజ వనరుల దోపిడీ వలన పర్యావరణ విధ్వంసం జరిగి వాతావరణ సమతుల్యత ఉంది. తీర ప్రాంత కాలుష్యం వలన పెన్నా ముఖద్వారం. పైడేరు చెప్పలేరు నదులు. బకింగ్ హెూమ్ కెనాల్‌లో విషపూరిత రసాయనాలు కలవడంతో మత్స్య సంపద నశించి పోతుంది. ఆయా గ్రామాలలోని మంచినీరు బావులులో ఉప్పునీరు రసాయనాలు ప్రవేశించి త్రాగు నీరు కాలుష్యం అవుతుంది. తీర ప్రాంతంలో సాంప్రదాయ మత్స్యకారులు జీవనోపాధి కోల్పోతున్నారు. జీవనోపాధి కొరకు ఇతర జిల్లాలకు పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్లి జీవించవలసిన పరిస్థితి ఏర్పడ్డాయి. మడ అడవులు ఆక్రమణలతో సంపాదన మరిగిన రౌడీ షీటర్ వంటేరు నాగేంద్ర కిరాయి హంతకులను కాపలాగా ఉంచి వారిచే దాడులు చేయిస్తున్నడు. నాగేంద్రపై భూ ఆక్రమణల నిరోధక చట్టం ప్రకారం పిడి యాక్ట్ చిట్టిబాబు డిమాండ్ చేశారు. ఫారెస్ట్ భూములు కబ్జాదారులపై భారీగా జరిమానాలు విధించాలి, చట్ట వ్యతిరేక రొయ్యల గుంటలను పూర్తి వేయాలి. 45 మంది ఎస్సీ ఎస్టీ బీసీ లకు చెందిన 98 ఎకరాలు కబ్జాదారుల నుండి విముక్తి చేసి వారికి అప్పగించాలి. కోర్టు ఉత్తర్వులను అమలు పరచని అవినీతి అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని మత్స్యకార నేతలు డిమాండ్ చేశారు. ప్రెస్ మీట్‌లో రోసిసెట్టి శివాజీ. సిహెచ్ ముత్యాలయ్య, కాటన్గారి కాలేబు, గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వివేకానంద కళాశాలలో సంక్రాంతి వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోనిశ్రీ వివేకానంద జూనియర్ కళాశాల నందు కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో రెండు రోజుల నుంచి ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ఈ సంక్రాంతి వేడుకలు పిల్లలకు కబాడీ పోటీలు, ఖో ఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. రెండో రోజు బాలికలకు రంగవల్లి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంక్రాంతి హిందువులకు అతి పెద్ద పండుగని ఈ పండుగ మన ఆచారాలు సంప్రదాయాలు తెలియజేస్తుందన్నారు. ఈ పండుగ ఎంతో ఆనంద ఉత్సాహాలతో జరుపుకుంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కర్నాటి నరసారెడ్డి, కళాశాల కరస్పాండెట్ మద్దూరి గోపాల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ రామాబత్తిన సుబ్రమణ్యం, డైరెక్టర్ అప్పాడి తిరుపాలు, డైరెక్టర్ ఆత్మకూరు కృష్ణ కళాశాల ఇన్‌చార్జ్ గంగపట్ల వెంగయ్య, కెమిస్ట్రీ లెక్చరర్ బ్రహ్మయ్య, కళాశాల అధ్యాపక బృందం అందరు పాల్గొని రంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది.

# సంక్రాంతి సంబరాల్లో టీడీపీ నాయకులు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** శ్రీ సుబ్రహ్మణ్య నవోదయ, సైనిక అకాడమీ తరపున ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. వింజమూరు మండలం ప్రజలకు, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శ్రీ సుబ్రహ్మణ్య నవోదయ అండ్ సైనిక్ అకాడమీ తరపున ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని వింజమూరు మండల టీడీపీ కన్వీనర్ గూడా నరసారెడ్డి పేర్కొన్నారు. సంస్థ డైరెక్టర్ బి.సురేంద్ర రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాల్లో వారు మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ భారతీయ సంప్రదాయాలు, సాంస్కృతిక విలువలు ప్రతిబింబించే ముఖ్యమైన పండుగని, ఈ పండుగ ప్రతి ఇంటికి ఆనందం, ఆరోగ్యం, శాంతి, సౌఖ్యం తీసుకురావాలని ఆకాంక్షంచారు. ముఖ్యంగా పిల్లలు చదువులో, క్రమశిక్షణలో, క్రీడల్లో ముందుండి దేశానికి గర్వకారణంగా ఎదగాలని, తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలకు మంచి మార్గనిర్దేశనం చేసి, వారి ప్రతిభను వెలికి తీసేలా సహకరించాలని సూచించారు. వింజమూరు మండలం మొత్తం ప్రజలు ఈ సంక్రాంతిని ఐక్యతతో, ఆనందోత్సాహాలతో జరుపుకుని, గ్రామాల్లో సౌభ్రాతృత్వం, శాంతి వాతావరణం నిలవాలని వారు కోరారు. ఈ పండుగ సందర్భంగా ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, రైతులకు మంచి పంటలు, విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు, ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని శ్రీ సుబ్రహ్మణ్య నవోదయ అండ్ సైనిక్ అకాడమీ తరపున హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.

# వాలీబాల్ పోటీలు ప్రారంభం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మేకపాటి రాజమోహన్ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో సంక్రాంతి పర్వదినంలో భాగంగా శనివారం మాజీ ఎమ్మెల్యే పొన్నెబోయిన చెంచురామయ్య, మాజీ ఎంపీపీ షేక్ షబ్బీర్ జ్ఞాపకార్థం ఉదయగిరి మెగా వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను ఉపాధ్యాయులు, నిర్వాహకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ రియాజ్ మాట్లాడుతూ.. సంక్రాంతి పర్వదినం సందర్భంగా యువతను ప్రోత్సహించేందుకు వాలీబాల్ పోటీలను ప్రారంభించడం జరిగిందన్నారు. క్రీడా స్ఫూర్తి, స్నేహభావంతో మెలిగి ఐక్యమత్యంగా వాలీబాల్ పోటీలను ఆస్వాదించాలన్నారు. పోటీల్లో విజేతలైన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల కింద రూ.30వేలు, రూ.20వేలు, రూ10వేలు నగదు బహుమతులతోపాటు ట్రోఫీలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మన్సూర్, ప్రసాద్, టీడీపీ నాయకులు అలీజాన్, ఇలియాజ్, ఖాదర్ బాషా, షాన్వాజ్, రెహమాన్, కాలేషా తదితరులు పాల్గొన్నారు.







## సోమశిల ప్రాజెక్ట్ సందర్శనకు వెళ్ళే

# వైసీపీ నేతలు హౌస్ అరెస్ట్

- రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని.. ? చంద్రబాబు నాయుడు తన రాజకీయ స్వలాభం కోసం వాడుకోవడం సిగ్గుచేటు
- కూటమి ప్రభుత్వ విధానాలతో.. సంక్షభంలో ఏపీ రైతాంగం..
- కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉంది
- వైసీపీ నేతల హౌస్ అరెస్టులను తీవ్రంగా ఖండించిన.. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద నుంచి సోమశిల ప్రాజెక్టు సందర్శన బయలుదేరిన వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, వైసీపీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యలను శనివారం పోలీసులు అడ్డుకున్నారు. జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేశారు. పోలీసుల దుందుడుకు చర్యలను తీవ్రంగా ప్రతిఘటించి.. సోమశిల వెళ్లేందుకు.. ప్రయత్నం చేసిన వైసీపీ నేతలను పోలీసులు దుర్మార్గంగా అడ్డుకోవడం జరిగింది.పోలీసులు తమను అడ్డుకోవడంతో.. కాకాణి గోవర్ధన్ రెడ్డి.. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కిలివేటి సంజీవయ్య.. రోడ్డుపై బైఠాయించి.. నిరసన తెలిపారు. సోమశిలకు వెళ్లాలని.. తమకు అనుమతి ఇవ్వాలని కోరుతూ.. నేతలు నిరసనకు దిగినప్పటికీ.. పోలీసులు తమ వాహనాలను రోడ్డుకు అడ్డుపెట్టి దుర్మార్గంగా వ్యవహరించారనీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్ర శేఖర్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ సందందర్బంగా జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు రాయలసీమ రైతాంగ సమస్యలు పట్టించుకోకుండా.. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని.. నిలిపి వేయడం దుర్మార్గమని.. కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఈరోజు రైతులకు అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. చేపట్టిన.. సోమశిల పర్యటనను ప్రభుత్వం అడ్డుకోవడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు రైతులకు చేస్తున్న మోసాన్ని రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షగా మాట్లాడిన మాటలతో మరోసారి తేటతెల్లమైందన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టి చంద్రబాబు నాయుడు రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాడు అని విమర్శలు గుప్పించారు. గతంలో వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో రైతులు సుభిక్షంగా ఉండాలని, తాగు సాగునీరుకు ఇబ్బంది లేకుండా అనేక నీటి ప్రాజెక్టులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారని తెలిపారు. రాజశేఖర్‌రెడ్డి బాటలోనే ఆయన తనయులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. ఆంధ్రప్రదేశ్‌లో సాగు.. తాగునీరు ప్రాజెక్టులకు మొదటి ప్రాధాన్యతనిచ్చి, అనేక ప్రాజెక్టులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని.. ఈరోజు చంద్రబాబు నాయుడు స్వప్రయోజనాలకు తాకట్టు పెట్టి దానిని నీరుగార్చారని మండిపడ్డారు. నెల్లూరు జిల్లాకు కానీ, రాయలసీమకు కానీ ఒక ప్రాజెక్టు కూడా చంద్రబాబు తీసుకు రాలేదు. అధికారం కోసం చంద్రబాబు నాయుడు దేన్నైనా తాకట్టుపెట్టే పరిస్థితిని ప్రజలందరూ చూశారన్నారు. 2014లో చంద్రబాబు నాయుడు ఓటుకు నోటు కేసులో దొరికిపోయి.. పది సంవత్సరాలు రాజధానిగా ఉండాల్సిన హైదరాబాదును విడిచిపెట్టి.. రాజధాని అమరావతి అంటూ.. రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగిస్తూ వేల కోట్లరూపాయలు దండుకుంటున్నారు. ఆరోజు కూడా ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టి చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌ను విడిచి వచ్చారు. మరలా ఈరోజు తెలంగాణతో.. చంద్రబాబు నాయుడు చీకటి ఒప్పందం చేసుకొని.. రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి.. ముఖ్యమంత్రిగా.. ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వంతోను, ఇటు తెలంగాణతో.. సమయస్ఫూర్తిగా మెలిగి.. తెలంగాణ రైతులకు, రాయలసీమ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొస్తే ఈరోజు దాన్ని చంద్రబాబు నాయుడు నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఈరోజు కూటమి ప్రభుత్వంలో తాగునీటి ప్రాజెక్టుల విషయంలో జరుగుతున్నా.. అలసత్వాన్ని బయట పెట్టేందుకు సోమశిల కండలేరు, ప్రాజెక్టుల పరిశీలనకు తమ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్‌రెడ్డి పిలుపునిస్తే.. దాన్ని అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. ఈరోజు వైసీపీ నేతలను అడ్డుకొని పోలీసులు హౌస్ అరెస్టులు చేసిన తీరు అత్యంత దుర్మార్గం అన్నారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఘాటుగా హెచ్చరించారు.












# గృహ హింస, బాల్య వివాహాల నివారణపై అవగాహన







**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి యూనివర్సిటీ సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో, పీఎంఉషా నిధుల సహకారంతో గృహ హింస, బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంఎస్‌డబ్ల్యూ విద్యార్థులు క్షత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు సమస్యల తీవ్రతను వివరించారు. ఈ సందర్భంగా విభాగాధిపతి డాక్టర్ ఆర్.మధుమతి మాట్లాడుతూ.. నిరక్షరాస్యతే సామాజిక రుగ్మతలకు ప్రధాన కారణమని, ప్రతి బాలిక 18 ఏళ్లు నిండే వరకు చదువుకోవడం అత్యంత అవసరమన్నారు. ఐటీడీఏ ఏపీవో శ్రీమతి దొడ్డ నీరజ గిరిజన మహిళల ఆర్థిక స్వావలంబన కోసం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను వివరించారు. డాక్టర్ బీవీ సుబ్బారెడ్డి బాల్య వివాహాల నిషేధ చట్టం–2006లోని శిక్షలను వివరించగా, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు బాలికల విద్య ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సోమనాదీశ్వరాలయ ధ్వంసానికి వేయ్యి సంవత్సరాలు

**300 ఏళ్ల క్రితం దాడికి గురైన శాలిశ్వర లింగానికి ప్రత్యేక పూజలు : బీజేపీ నేత మిడతల రమేష్**



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** జ్యోతిర్లింగం సోమనాధేశ్వరాలయం గజినీ మహమ్మద్ ధ్వంసం చేసి నేటికీ వేయి సంవత్సరాలు. ఈ సందర్భంగా శాలిస్వర శివలింగానికి బిజెపి నేత మిడతల రమేష్ ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. గజినీ మహమ్మద సోమనాదీశ్వరాలయ ధ్వంసంతో భారతీయ ధర్మంపై దాడి మొదలైందని బిజెపి నేత మిడతల రమేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. బ్రిటిష్ కాలంలో 1905లోనాటి ప్రభుత్వం విడుదల చేసిన నెల్లూరుగెజిట్లో 300 ఏళ్ల క్రితం నెల్లూరులో అక్క శాలేశ్వరాలయం ధ్వంసమయ్యిందని చరిత్రకారులు పేర్కొని ఉన్నారు. ఆనాటి శాలిస్వర శివ లింగ విగ్రహాన్ని ఇరుకళ్ళల పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో భద్రపరిచి ఉన్నారు. హిందూ ఆలయాలపై దాడులకు ప్రతీకగా శాలీస్వర శివలింగం ఉంది. దేశ సార్వభౌమత్వమ్ హిందూ ధర్మానికి ఆలంబనంగా శాలేశ్వరునికి పూజలు నిర్వహించామని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి, అల్లూరు నాగేంద్ర సింగ్, చిత్తాపూర్ పద్మావతి, మహాలక్ష్మ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి నిత్య అన్నదాన పథకంకు విరాళాలు




**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు మండలం, పెంచలకోన క్షత్రం నందు శ్రీవార్ల నిత్యాన్నదాన పథకంకు ఇందుకూరుపేట మండలం గమళ్ల పాలెం గ్రామానికి చెందిన తుళ్లూరు పెంచల నరసయ్య ఆయన సతీమణి రాజరాజేశ్వరి తదితరులు శ్రీవారి నిత్య అన్నదాన పథకంకు రూ.51,381లు విరాళం అందించినట్లు దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ అండ్ కార్య నిర్వహణ అధికారి పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తుళ్లూరు పెంచలనరసయ్య దంపతులకు స్వామివారి దర్శనం అనంతరం తీర్థప్రసా దాలు అందించినట్లు ఏసీ అండ్ ఈవో ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఆత్మకూరు మండలం నరసాపురం గ్రామానికి చెందిన  కోటంరెడ్డి సుబ్బారెడ్డి ఆయన సతీమణి రాజేశ్వరి తదితరులు శ్రీవారి నిత్య అన్నదాన పథకంకు రూ. 50వేలు విరాళంగా అందించినట్లు ఏసీ అండ్ ఈవో పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రకటనలో తెలిపారు. ఈ నేపద్యంలో కోటంరెడ్డి సుబ్బా రెడ్డి దంపతులకు స్వామివారి దర్శనం అనంతరం శ్రీవారి తీర్థప్ర సాదాలు అందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇరువురు దంపతులు స్వామి వారి నిత్య అన్నదాన పథకంకు అందించిన విరాళాన్ని నగదు రూపంలో ఏసీ అండ్ ఈవో కార్యాల యంలో అందించడం జరిగిందని తెలిపారు.



# కన్నబాబు మాతృమూర్తి జన్మదినోత్సవానికి అతిరధమహారధులు







**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం నాయకుడు గూటూరు మురళీకన్న బాబు మాతృమూర్తి గూటూరు వరలక్ష్మి 75వ జన్మదినోత్సవాన్ని వజ్రోత్సవం గా శుక్రవారం రాత్రి తమ స్వగ్రామమైన ఆత్మకూరు మండలం కరటం పాడులో అత్యంత కోలాహలంగా, ఘనంగా కనీవినీఎరుగని రీతిలో నిర్వ హించగా జిల్లాలోని అతిరథమహారథులు హాజరై ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామమైన కరటంపాడులో దాదాపు 3వేల మందితో జనసందో హంగా కళకళలాడింది. మేళతాళాలు, బాణాసంచాలు, పురోహితుల వేద మంత్రాల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముగ్గురు ఎమ్మెల్యేలు, ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీ, ఒక మాజీ ఎమ్మెల్సీ, ఒక రాష్ట్ర కార్పోరేషన్ చైర్మెన్, ఒక రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి తెలుగుదేశం నాయకులు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బంధు మిత్రలు హాజరయ్యారు. ఒక రాజకీయవేదికను తలపించేలా ఈకార్యక్రమం అత్యంత ఘనంగా సాగింది. మాజీమంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, శాసనమండలి సభ్యులు, జిల్లా టిడిపి అధ్యక్షుడు బీదరవిచంద్ర, ఉదయగిరి, వెంకటగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కురుగొండ్ల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ, మాజీ జిల్లాపరిషత్ చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, బొల్లినేని రామారావు, రాష్ట్ర మైనారిటీ కార్పోరేషన్ చైర్మెన్ అబ్దుల్అజీజ్, రాష్ట్ర ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అండ్ ఇన్‌ఫ్రాక్టక్చర్ కార్పోరేషన్ డైరెక్టర్ అబ్బూరు రమేష్‌నాయుడు తదితరులు సతీసమేతంగా విచ్చేసి వరలక్ష్మికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపి మురళీకన్నబాబు–విద్యుల్లత దంపతులకు అభినందనలు తెలిపారు. వేమనవంశప్రతినిధి వేమన రామచంద్రరావు, కరటంపాడుకు చెందిన మాజీ ఉపమండలాధ్యక్షుడు, గార్లపాటి ఫౌండేషన్ డైరెక్టర్ గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, ఆయన సోదరుడు గార్లపాటి సుబ్బారావు, నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్, రాష్ట్ర తెలుగుదేశం నాయకులు దావా పెంచలరావు, పుట్టం బ్రహ్మానందరెడ్డి, చేజర్ల మాజీ మండలాధ్యక్షుడు రావి పెంచలరెడ్డి, మాజీ సర్పంచ్ రావి లక్ష్మినరసారెడ్డి, ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం నాయకులు చల్లారవికుమార్‌రెడ్డి, మార్బ్ గౌస్‌బాషా, సంగం మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు గంగపట్నం చంద్రశేఖరయ్య, జిల్లా తెలుగుదేశం నాయకుడు చంద్రా వెంకటసుబ్బానాయుడు, ఆత్మకూరు, ఏఎస్‌పేట,చేజర్ల, సంగం, మర్రిపాడు మండలాలకు చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గూటూరు బంధుమిత్రలు,తదితరులు పాల్గొని వరలక్ష్మికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపి ఆమె నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించి గూటూరు మురళీకన్నబాబు –విద్యుల్లత దంపతులు ఇంతపెద్ద ఎత్తున కార్యక్రమాన్ని ఆడంబరంగా, ఘనంగా నిర్వహించడంపట్ల అభినందనలు తెలిపారు.

# అసంపూర్తిగా ఆగిన సచివాలయాలు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలో 24 పంచాయతీలు ఉండగా గత ప్రభుత్వం అందులో 12 సచివాలయాలను మంజూరు చేసింది. వాటి తోపాటు రైతు భరోసా, గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను మంజూరు చేసింది. ఈ భవన నిర్మాణాలను పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు చేపట్టింది. ఈ భవనాలను మండలంలోని వరికుంటపాడు, రామా పురం, వేంపాడు, తిమ్మారెడ్డిపల్లి, తూర్పు రొంపిదొడ్ల, గణేశ్వరపురం, విరువూరు, పెద్దిరెడ్డిపల్లి, తోటల చెరువుపల్లి, కాంచెరువు, తూర్పు బోయమడుగుల, జి.కొండారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో ఈ భవనాలు నిర్మాణం చేపట్టారు. అయితే గణేశ్వరపురం, తూర్పు రొంపిదొడ్ల, రామాపురం, తూర్పు బోయ మడుగుల, జి.కొండారెడ్డిపల్లి గ్రామాల్లో నిర్మాణ పనులు పూర్తయి కార్య కలాపాలు సాగుతుండగా, మిగిలిన గ్రామాల్లో గుత్తేదారులకు సరిగా బిల్లు లు మంజూరు కాక, ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు సరిపోక పోవడం వంటి కారణాలతో పనులు నిలిపివేయ డంతో వివిధ దశల్లో అసంపూర్తిగా ఆగిపోయా యి నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. వేంపాడులో ఆరోగ్య ఉప కేంద్రం పూర్తయి వినియోగంలోకి రాగా, సచివాలయ, రైతు భరోసా కేంద్రాలు అసంపూర్తిగా ఆగిపోవడంతో అవి గేదెలు, గొర్రెలు, మేకలు వంటి మూగ జీవాలకు ఆవాసాలుగా మారి, ఆ కేంద్రాలు పేడ దిబ్బలుగా దర్శనమిస్తున్నాయి. తిమ్మారెడ్డిపల్లిలో అసలు ప్రారంభమే కాలేదు. ప్రస్తుత ప్రభుత్వం స్పందించి ఆ భవనాలను పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకు రావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఆలయాల సందర్శనలో దత్తేశ్వరానంద భారతి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు బుచ్చిరెడ్డిపాలెం మండలం, జొన్నవాడ క్షేత్రం, శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షతాయి దేవస్థానంకు, నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా శ్రీ కుర్తాలం పీఠం ఉత్తరాధికారి జగద్గురు దత్తేశ్వరానంద భారతి శనివారం ఉదయం జొన్నవాడ ఆలయంను సందర్శించి శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దేవస్థానం అర్చకులు, ఉత్తరాధికారులు వారికి పూర్ణ కుంభంతో సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షతాయి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి లోక కల్యాణం, శాంతి సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.



### ఇరుకళల పరమేశ్వరి సన్నిధిలో..

మూలాపేట నందు వెలసియున్న శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంను స్వామి ఉదయం దర్శించారు. శ్రీ స్వామి వారు శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి మూలవర్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు గ్రామశక్తి ప్రధమ దైవంగా భావించి పూజించాలని, కుటుంబ అభ్యునతికి ఆరోగ్య భాగ్యముల కోసం అమ్మవారిని సేవించాలని తెలిజేస్తూ భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు.

## జిల్లా స్థాయి మెగా క్రికెట్ పోటీలు ప్రారంభం





**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** జిల్లాస్థాయి మెగా క్రికెట్ పోటీలను శనివారం మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్పర్సన్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మేకపాటి శాంతికుమారిలు ప్రారంభించారు వారి సహకారంతో ఎంఎస్కే యువసేన, ఆంధ్ర విద్యార్ధి సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జిల్లాస్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. క్రీడలు మానసికోల్లాసానికి, స్నేహభావానికి దోహద పడతాయన్నారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు క్రికెట్, కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలో అధిరోహించాలన్నారు. విద్యార్థుల్లో ఉండే ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకొంటామన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి వారి జీవితానికి బంగారుబాటలు వేసుకోవాలని సూచించారు. పదవులు లేకున్నా ఉదయగిరి అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం సరదాగా కాసేపు వారు క్రికెట్ అడి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర జిల్లా అధ్యక్షులు మల్లవరపు అశోక్‌రెడ్డి, మహంత్రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాజా, ఉప సర్పంచ్ ముర్తుజా, సంఘ నాయకులు వినయ్, బుజ్జి, వెంకటేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి సన్నిధిలో భారతీ మహాస్వామి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్ట నందు వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంకు శనివారం ఉదయం కుర్తాళం పీఠ ఉత్తరాధికారులు పరమహంస పరివ్రాజకాచర్య జగద్గురు శ్రీశ్రీశ్రీ దత్తశ్వరానంద భారతీ మహాస్వామి వారు వేంచేశారు. శ్రీ స్వామి వారికి ఆలయ మర్యాదలతో పాద పూజ చేసి మేళతాళాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. పై కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి, ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితులు, చైర్మన్, ధర్మకర్తలు మండలి సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వరుని పల్లకి సేవ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మాగుంట లేఔట్ నందు వేంచేసియున్న శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం రోజున దేవస్థానంలో శ్రీవారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. ఈ పల్లకి సేవకి భక్తులు భారీగా తరలివచ్చారు. ఊరేగింపు అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు.

### వెన్నవాడ పాఠశాలలో..

## ముందస్తు సంక్రాంతి వేడుకలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం వెన్నవాడలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కలిశెట్టి రవీంద్రకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు. ఈపాఠశాలలో రవీంద్రకుమార్ విద్యలో విద్యార్థులను అత్యంత ప్రావీణ్యతకలిగినవారుగా తీర్చిదిద్దడంతోపాటు అన్ని కార్యక్రమాలను సమర్ధవంతంగా ఘనంగా నిర్వహిస్తుంటారు. 5వతరగతి వరకే ఈపాఠశాల కాగా అక్కడి విద్యార్థుల్లో ప్రతిభను చూసి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రాస్థులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ ఎంతో సంతృప్తి చెందుతూ రవీంద్రకుమార్ సేవానిరతి, అంకితభావం, చిత్తశుద్ధిలను కొనియాడుతుంటారు. ఈదపా సంక్రాంతి సంబరాలను కూడా ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఉపాధ్యాయులు సాంప్రదాయదస్తులను ధరించారు. విద్యార్థులచే తెలుగుతల్లి, హరిదాసు, బుడబుక్కల, ఎరుకలసాని తదితర వేషధారణలు గావించి తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలను అందరికీ గుర్తు చేశారు. విద్యార్థులచేత ఆవేషధారణలకనుగుణంగా అభినయం చేయించారు. విద్యార్థులచేత కోలాట ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ కె.లావణ్య, ఉపాధ్యాయిని విజయలక్ష్మి, గ్రామపెద్దలు పెంచలయ్య, వెంగయ్య, రామాంజనేయులు, కళ్యాణి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.